# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 006 బుధవారం 08-07-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందించాలి : మంత్రి అడ్లూరి





కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాన్ని మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బాలింతల విషయంలో సైతం ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటుందని మంత్రి వివరించారు..

అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన షేక్ సమిత్ తమ్ముడు షేక్ సమీర్ వివాహము ఈనెల 6వ తేదిన జరుగగా మంగళవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీర్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ ఉరుమట్ల లక్ష్మీ బుచ్చయ్య, మాజీ జెడ్పిటీసీ బాధినేని రాజేందర్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సాగౌడ్‌లు పాల్గొన్నారు.

**సీత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి..** జగిత్యాల జిల్లాధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలోని ప్రతి తండా, గూడెంకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు పెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బంజారాల సీత్ల పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం పెగడపల్లి మండలం మద్దులపల్లి, ఏడు మోటాలపల్లి, రాజారాం తండాల్లో జరిగిన సీత్ల పండుగ వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెగడపల్లి మండలంలోని పలు తండాలను కలుపుతూ రూ. 68 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి వివరించారు. నియోజకవర్గంలోని తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. మద్దులపల్లి గ్రామంలో గిరిజన భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు కేటాయించినట్లు మంత్రిశీ తెలిపారు. మద్దులపల్లిలో గిరిజన భవన నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు.

## దొంగే దొంగ అన్న చందంగా.. పదేళ్ల అధికారంలో అంతులేని అవినీతి పాల్పడ్డ దాస్యం

### నువ్వు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



పది ఏళ్లు అధికారంలో పశ్చిమ ఎమ్మెల్యేగా పనిచేసి పశ్చిమ నియోజకవర్గంనీ అభివృద్ధిలో 100 ఏళ్లు వెనక్కి నెట్టిన దాస్యం.. నీకు నా అభివృద్ధిపై నా రెండేళ్ల పాలపై మాట్లాడే నైతిక హక్కు లేదు, దా.. చర్చకు అని ఎన్నిసార్లు పిలుపునిచ్చినప్పటికీ స్పందించని నీవు హైదరా బాదులో నా గురించి మాట్లాడతావా.. ఖబర్దార్ ఇప్పటికైనా అభివృద్ధిపై చర్చకు వస్తావా.. సమయం తేదీ నువ్వే నిర్ణయించు దాస్యం అని ఆయన హెచ్చరించారు. హనుమకొండలో మా ప్రత్యక్ష ప్రతినిధి సాయితో.. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలుపొంది పశ్చిమ నియోజకవర్గాన్ని చేసిన అభివృద్ధి ఎంత.. ఖర్చు చేసిన నిధులు ఎంత ధైర్యం ఉంటే చెప్పు.. నేను రెండింటినరేళ్లలో సుమారు 800 కోట్లతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం నిలిపాను. పేదలకు ఇండ్లు ఇవ్వడంలో, డబుల్ బెడ్ రూములు పంచడంలో నువ్వు విఫలమయ్యావు. కమిషన్లకు కక్కుర్తి పడి అభివృద్ధి పనులను వెనక్కి నెట్టేసావు. నేను వచ్చాక ఇందిరమ్మ ఇండ్లను పేదలకు పంచు తున్న.. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేశా.. నాపై విమర్శలు చేసేటప్పుడు ఆధారాలు ఉంటే చూపించు.. నిరాధానమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు మిస్టర్ దాస్యం.. నువ్వు ఉంటున్న నీ పార్టీ కార్యాలయమే కబ్జాలకు తీరాఫ్ అడ్రస్. ఆ ఇంటికి ఇంతవరకు టాక్సీ కట్టలేదు ఇంటి నెంబర్ లేదు ఇదేనా నీతి. రా.. అన్ని ఆధారాలతో హనుమకొండ చౌరస్తానా ప్రెస్ క్లబ్ వేదికన తేల్చుకుందాం.. అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి, దాస్యం హెచ్చరించారు..

కూడా భూముల వేలంలో అవినీతి జరిగిందంటూ మాజీ ఎమ్మెల్యే, మాజీ కూడా చైర్మన్ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమా వేశంలో చేసిన వ్యాఖ్యలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. జిల్లా కేంద్రంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హైదరా బాద్‌లో దాక్కొని ప్రెస్‌మీట్ పెట్టడం మాజీ ఎమ్మెల్యే రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం.ధైర్యం ఉంటే హనుమకొండలో మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలి. కూడా భూముల వేలం పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరిగింది.వేలంలో పాల్గొన కుండా ఇప్పుడు అవినీతి జరిగిందని మాట్లాడడం చవకబారు రాజకీయమే. భూముల వేలం ప్రక్రియలో ఎవరినీ అడ్డుకోలేదు.. అవకాశం అందరికీ కల్పించాం.హనుమాన్ టెంపుల్ సమీపంలో ఫైవ్ స్టార్ హోటల్ వస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం.అక్కడ ప్రభుత్వం ఆధ్వర్యంలో శిల్పారామం ఏర్పాటు చేయనున్నాం.వరంగల్ అభివృద్ధి కోసం సాఫ్ట్‌వేర్ కంపెనీలు, పెట్టుబడులను ఆహ్వానించాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ కబ్జాలు, అక్రమాలు, దోపిడీలు ప్రజలు మర్చిపోలేదు.అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదు.నా మీద ఒక్క రూపాయి అవినీతి నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధం.మీ పదేళ్ల పాలనలో జరిగిన అక్రమాలన్నింటినీ ఆధారాలతో బయటపెట్టే ధైర్యం మాకు ఉంది.అవస రమైతే గత ప్రభుత్వ భూ వ్యవహారాలన్నింటిపై సమగ్ర విచారణ జరగాలి.వరంగల్ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది.ప్రజలు అబద్ధాలను కాదు.అభివృద్ధిని నమ్ముతు న్నా రు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, మా మూడేళ్ల పాలనకు మధ్య తేడాను ప్రజలే గమనిస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలే తుది తీర్పు ఇస్తారు.

## హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !

3లో

## పాలక, ప్రతిపక్షాల శపథాల పర్వం.. ప్రజాస్వామ్య పారదర్శకతకు పరీక్షా సమయం..



(రామ కిష్టయ్య సంగన భట్ల, ధర్మపురి)

తెలంగాణ రాజకీయ యవనికపై ఇటీవలి కాలంలో సరికొత్త రాజకీయ ఒరవడి స్పష్టంగా ఆవిష్కృతమవుతోంది. అదే "ఛాలెంజ్" (సవాళ్లు-ప్రతిసవాళ్లు) రాజకీయాలు. అధికార పక్షానికి చెందిన మంత్రులు ఒకవైపు, సుదీర్ఘకాలం పాలించి ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అగ్రనేతలు మరోవైపు పరస్పరం విసురుకుంటున్న రాజకీయ సవాళ్లు రాష్ట్రంలో పతాక స్థాయి చర్చకు దారితీస్తున్నాయి. ఒకరి పరిపాలనా కాలపు లోపాలను మరొకరు ఎండగట్టడం, అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలనకు బహిరంగ ఆహ్వానాలు పంపడం, సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రత్యక్షంగా జనం సమక్షంలోనే తేల్చుకుందామని శపథాలు చేయడం వంటి పరిణామాలు నిత్యకృత్యమయ్యాయి. దీనివల్ల సిద్ధాంతపరమైన, విధానపరమైన లోతైన చర్చల కంటే ప్రచారాత్మక సవాళ్లు, సామాజిక మాధ్యమాల కేంద్రంగా సాగే తక్షణ ప్రతిస్పందనలకే ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, అటు పాలక వర్గం, ఇటు ప్రతిపక్షం అనుసరిస్తున్న ఈ సరికొత్త వ్యూహం నిజంగా ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మారుతోందా లేక కేవలం ప్రజల దృష్టిని మళ్లించే ప్రచార రాజకీయాల కొత్త పంథానా అనే కోణంలో సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారత ప్రజాస్వామ్య చరిత్రలో రాజకీయ పక్షాలు సవాళ్లు విసురుకోవడం, శపథాలు చేయడం కొత్తేమీ కాకపోయినప్పటికీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు సామాజిక మాధ్యమాల విస్తృతి తరవాత ఈ ధోరణి స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు శాసనసభల వేదికగా, బహిరంగ ప్రజా సభల్లో లేదా పత్రికా ప్రకటనల ద్వారా హుందాగా సాగిన విమర్శలు, ఇప్పుడు క్షణాల వ్యవధిలో స్మార్ట్‌ఫోన్ తెరలపై ప్రత్యక్ష వీడియోలుగా, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల పోస్టులుగా రూపాంతరం చెందాయి. తెలంగాణలో 2023 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ధోరణి మరింత తీవ్రరూపం దాల్చింది. ఆ ఎన్నికల్లో మొత్తం 119 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో విజయం సాధించి అధికార పీఠాన్ని కైవసం చేసుకోగా, గత పదేళ్లుగా తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ 39 స్థానాలకు పరిమితమై ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించింది. అలాగే బీజేపీ 8 స్థానాలను, ఎంఐఎం 7 స్థానాలను, సీపీఐ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. ఈ బలాల సమీకరణాల మార్పు కేవలం అధికార బదలాయింపునకే పరిమితం కాకుండా, రాజకీయ సంభాషణల శైలిని కూడా పూర్తిగా మార్చివేసింది.

అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల విమర్శలను తేలికగా కొట్టిపారేసిన నాటి బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రతిపక్ష భూమికలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 'ఆరు గ్యారంటీలు' మరియు ఇతర ఎన్నికల హామీల అమలుపై నిలదీస్తున్నారు. దీనికి ప్రతిగా అధికార కాంగ్రెస్ మంత్రులు సైతం రక్షణాత్మక ధోరణిని వీడి, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం, ప్రాజెక్టుల వైఫల్యాలు, పెరిగిన అప్పుల భారాన్ని ప్రస్తావిస్తూ ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ, సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి వంటి కీలక రంగాలన్నీ సవాళ్ల రాజకీయంలో పావులుగా మారుతున్నాయి. ఉదాహరణకు, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగిపోవడంపై ఇరుపక్షాల నేతలు క్షేత్రస్థాయికి వెళ్లి నిజానిజాలు తేల్చుకుందామని సవాలు విసురుకోవడం, అలాగే దాదాపు రూ. రెండు లక్షల కోట్ల వ్యవసాయ రుణమాఫీ అమలుపై లబ్ధిదారుల జాబితాతో సహా గ్రామాల్లో ప్రజా కోర్టుల తరహాలో చర్చకు రావడం వంటి సంఘటనలు ఇందుకు ప్రత్యక్ష నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

ఈ సవాళ్ల రాజకీయ శైలిని పరిశీలిస్తే రెండు స్పష్టమైన భిన్న కోణాలు గోచరిస్తాయి. మొదటిది, ప్రజాస్వామ్య పారదర్శకత. ప్రజాప్రతినిధులు లేదా మంత్రులు తాము చేసిన పనులను నిరూపించడానికి లేదా ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టడానికి ప్రజల ముందుకు వెళ్తామని ప్రకటించడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సూచికగానే భావించవచ్చు. దీనివల్ల క్షేత్రస్థాయిలో వాస్తవాలు ఏమిటనేది ప్రజలకు నేరుగా తెలిసే అవకాశం ఉంటుంది. అయితే, దీని వెనుక ఉన్న రెండో కోణమైన ప్రచార రాజకీయాలను విస్మరించలేము. ఏదైనా ఒక తీవ్రమైన ప్రభుత్వ వైఫల్యం లేదా ప్రతిపక్షాల వైఫల్యం చర్చకు వచ్చినప్పుడు, దాన్ని ఒక సవాలుగా మార్చడం ద్వారా మీడియా శ్రద్ధను మొత్తం తమ వైపు తిప్పుకోవడం రాజకీయ నేతలకు సులువవుతోంది. తద్వారా అసలు సమస్య మూలాల్లోకి వెళ్లకుండా, కేవలం ఎవరు ఎవరి సవాలును స్వీకరించారు, ఎవరు వెనక్కి తగ్గారు అనే అంశాల చుట్టూనే చర్చను పరిభ్రమించేలా చేసి, ప్రత్యర్థిని రక్షణాత్మక స్థితిలోకి నెట్టే వ్యూహం ఇందులో అంతర్లీనంగా దాగి ఉంది.

తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు జరిగిన ప్రస్థానాన్ని గమనిస్తే, నాటి ఆర్థిక పరిస్థితులకు, నేటి సవాళ్లకు పొంతన కుదరడం లేదు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ, నేడు దాదాపు ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుల భారంతో కొట్టుమిట్టాడుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ అప్పుల భారం, ప్రాజెక్టుల ఉత్పాదకత, సంక్షేమ పథకాలకు అవసరమైన నిధుల సమీకరణ వంటి గంభీరమైన ఆర్థికాంశాలపై శాసనసభలో గంటల తరబడి శ్వేతపత్రాలపై జరగాల్సిన విశ్లేషణాత్మక చర్చలు, ఇప్పుడు మీడియా సమావేశాల్లో "దమ్ముంటే రా.. తేల్చుకుందాం" అనే స్థాయికి పడిపోవడం ఆందోళనకరం. రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సాయం పంపిణీ, నిరుద్యోగుల కోసం టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్ల రవాణా సంస్థలపై పడుతున్న ఆర్థిక భారం వంటి వాస్తవిక సమస్యలపై రెండు పక్షాలూ పారదర్శక గణాంకాలతో మాట్లాడాల్సి ఉంది. కానీ, కేవలం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం సాగే ఈ సవాళ్ల హోరులో, నిశ్శబ్దంగా నలిగిపోతున్న సామాన్యుడి ఆర్తనాదాలు వినబడకుండా పోతున్నాయి.

రాజకీయ విశ్లేషకుల లోతైన అభిప్రాయం ప్రకారం, ఇటువంటి సవాళ్ల రాజకీయాలు సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతూ యువతలో లేదా పార్టీ కార్యకర్తల్లో తాత్కాలికంగా ఉద్వేగాన్ని, ఆసక్తిని కలిగించవచ్చు. కానీ, దీర్ఘకాలిక పరిపాలనా ప్రస్థానంలో ప్రజలు కేవలం మాటల చాతుర్యాన్ని కాకుండా క్షేత్రస్థాయిలో లభించే ఫలితాలనే కొలమానంగా తీసుకుంటారు. ఒక సామాన్య పౌరుడికి కావలసింది నిరంతర విద్యుత్ సరఫరా, సకాలంలో అందే ఉపాధి అవకాశాలు, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం మరియు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ. వీటిని ఏ ప్రభుత్వం ఎంతవరకు సాధించగలిగింది, ప్రతిపక్షంగా ఉన్న పార్టీ విమర్శలకే పరిమితం కాకుండా ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలను ప్రజల ముందు ఉంచగలిగింది అనే అంశాలే అంతిమంగా ప్రజా తీర్పును శాసిస్తాయి. సోషల్ మీడియాలో ఒక మంత్రి విసిరిన సవాలుకు కొన్ని నిమిషాల్లోనే లక్షలాది వ్యూస్, లైకులు రావచ్చు; కానీ అదే సమయంలో రేషన్ దుకాణాల ముందు, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులకు అవి ప్రత్యామ్నాయం కాలేవు.

పరిణతి చెందిన ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు సహజం మరియు ఆవశ్యకం కూడా. అయితే అవి కేవలం వ్యక్తిగత దూషణలు, ఈగోల చుట్టూ తిరిగే సవాళ్లుగా మిగిలిపోకుండా, వాస్తవ ఆధారిత మరియు గణాంకాలతో కూడిన చర్చలుగా మారాలి. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, మూలధన వ్యయం (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్), పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ, ఐటీ రంగ విస్తరణతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి విషయాలపై ఇరుపక్షాలు తమ వద్ద ఉన్న అధికారిక సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలి. అప్పుడే ప్రజలు కూడా స్వతంత్ర సంస్థల నివేదికలను, కాగ్ వంటి రాజ్యాంగబద్ధ సంస్థల గణాంకాలను పరిశీలించి, ఏది నిజం ఏది ప్రచార ఆర్భాటం అనేది విశ్లేషించుకునే వివేచనను పొందుతారు. కేవలం సవాళ్లు విసురుకుంటూ కాలయాపన చేయడం వల్ల వ్యవస్థలపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉంది.

తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్న మంత్రులు--బీఆర్ఎస్ నేతల ఛాలెంజ్ రాజకీయాలు రాష్ట్ర రాజకీయ చైతన్యానికి, దూకుడు స్వభావానికి అద్దం పడుతున్నప్పటికీ, ఇవి ప్రజాస్వామ్య పరిపక్వతకు సరైన సంకేతం కావు. రాజకీయ నాయకుల ఆకాంక్షలు ఎలా ఉన్నా, ప్రజల ఆకాంక్షలు మాత్రం ఎల్లప్పుడూ స్థిరమైన పరిపాలన, ఆర్థికాభివృద్ధి మరియు సంక్షేమం వైపునకే ఉంటాయి. ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు చేసుకోవడం కంటే, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఎలా నెరవేరుస్తున్నామో తెలిపే ప్రగతి నివేదికలను పారదర్శకంగా సమర్పించడం, ప్రతిపక్షాలు చేసే విమర్శల్లోని సత్యాన్ని గ్రహించి పాలనను మెరుగుపరుచుకోవడం పాలకుల బాధ్యత. అలాగే ప్రతిపక్షం కూడా కేవలం ప్రతిబంధకంగా మారకుండా, బాధ్యతాయుతమైన ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలి. ఈ సవాళ్ల రాజకీయాలు కేవలం తాత్కాలిక మీడియా ప్రచార కార్యక్రమాలుగా మిగిలిపోకుండా, నిజమైన ప్రజా సమస్యల పరిష్కారానికి, విధానపరమైన మార్పులకు దారితీసే ఆరోగ్యకరమైన చర్చలుగా రూపాంతరం చెందినప్పుడే వాటికి ప్రజాస్వామ్యంలో శాశ్వత విలువ, గౌరవం లభిస్తాయి. చివరికి ప్రజల తీర్పును నిర్ణయించేది సవాళ్ల హోరు కాదు; నిశ్శబ్దంగా జరిగే అభివృద్ధి, లభించే సుపరిపాలన మాత్రమే.

# మహిళా పోలీసుల ఆరోగ్య రక్షణకు పోలీసుల ప్రత్యేక దృష్టి..

## మహిళా పోలీసులకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్

## జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి, సమాజానికి, పోలీసు శాఖకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారులకు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, వ్యాధి నివారణ లక్ష్యంగా జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ ( ఐ ఎం ఏ ) హాల్‌లో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈసందర్భంగా మహిళా పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, మహిళా పోలీసు సిబ్బంది కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలోనూ విశేష సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి మహిళా సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరన్నారు.

మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈఅవగాహన,వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ఒకటని, అయితే సరైన సమయంలో న్యూం వ్యాక్సిన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని చాలావరకు నివారించవచ్చని తెలిపారు.మహిళలు ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.పోలీసు శాఖలో సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఈసందర్భంగా వైద్య నిపుణులు సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాలు, హెచ్ వి పి వ్యాక్సిన్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై మహిళా పోలీసు సిబ్బందికి వివరించారు. అనంతరం అర్హులైన మహిళా పోలీసు సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్.ఐ లు గీత, సుప్రియ వైద్య సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, మహిళా కానిస్టేబుళు పాల్గొన్నారు.

# టీజీ 20 క్రికెట్ మ్యాచ్ వీక్షించే అందుకు వెళ్తున్న..

## జర్నలిస్టుల బస్సుల ప్రారంభం..

## క్రీడల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్దపీట.. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



(సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్)

క్రీడల అభివృద్ధి పట్ల.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ భారీ ఎత్తున నిధుల ను కేటాయిస్తూ క్రీడాకారుల్లోని నైపుణ్యతను వెలికి తీస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

మంగళవారం సాయంత్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మీడియా మిత్రుల కోసం హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగే టీజీ 20 క్రికెట్ మ్యాచ్ వీక్షణకు వెళ్లే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి అనంతరం వాటిని ప్రారంభిం చారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరితా కాకతీయ హోటల్ నుండి మీడియా మిత్రులతో బస్సులను ప్రారంభించిన అనంతరం, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్రీడల పట్ల ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటి అభివృద్ధికి భారీ ఎత్తున నిజమైన కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు సాయి ప్రదీప్, కొండ్రు దయాకర్, కత్తి శ్రీనివాస్, అమర్, సురాసి రమేష్, తిరుమల్, సునీల్, మున్నా, రాజేందర్, రామ్ రాజ్, వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఇనుప లోడ్ సామాగ్రిని పట్టుకున్నా : ఎస్ అండ్ పిసి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి సింగరేణికి సంబంధించిన రెండు టన్నుల విలువైన ఇనుప సామాగ్రిని మంగళవారంనాడు సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకోవడం జరిగిందని ఏ ఎస్ ఓ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యానగర్ లోని హనుమంత్ స్క్రాప్ దుకాణంలో సింగరేణి కి సంబంధించిన ఇనుప సామాను ఉన్నదని ఇంటెలిజెన్సీ కె.శ్రీనివాసరావు కి నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి జూనియర్ ఇన్స్పెక్టర్ బోయిని ఓదేలు ఐడి పార్టీ దాసరి మల్లేష్ సిబ్బందిని దుకాణంపై రైడింగ్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది వెళ్లి పట్టుకోగా టీఎస్ ఓయు డి 4242 నంబర్ గల వ్యానులో లోడు చేసుకొని తీసుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న వ్యానును సామానుతో సహా పట్టుకున్నామని వారు తెలిపారు. దీనిలో సింగరేణి సంబంధించి ఇనుప సామాను 2,180 కేజీల సామాను ఉన్నదని దాని విలువ 43600 ఉంటుందని చెప్పారు. ఇనుప సామాన్లతో ఉన్న వ్యానును ఎస్ అండ్ పి సి ఆఫీస్ కు తరలించి పోలీస్ స్టేషన్ కి అప్పగించామని తెలియజేశారు.

# ప్రతి యూనిట్‌లోను పార్టీ సమావేశాలు నిర్వహించాలి

## యూనిట్ ఇన్ ఛార్జ్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

(ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం)



రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని 6మండలాల్లోని 59మంది యూనిట్ ఇన్ ఛార్జ్ లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రేపు బుధవారం యూనిట్ ఇన్ ఛార్జ్ ల సమావేశం నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయని.. ఆ మేరకు నియోజకవర్గ పరిధిలోని 59యూనిట్లలోనూ సమావేశాలు జరగాలన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలను కలుపుకొని సమావేశాలు నిర్వహించి.. మీ పోలింగ్ బూత్, గ్రామ, యూనిట్ స్థాయిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, సమస్యలు ఏమైనా ఉన్నాయా? వంటి వాటి మీద చర్చించాలన్నారు. అలాగే పనులు చేపట్టాల్సిన అంశాలపై తీర్మానాలు చేసి మై టిడిపి యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. బీఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫామ్ లు బిఎల్ఓలకు అందజేసేలా చూడాలన్నారు. కొన్నిచోట్ల అవగాహన లేక ప్రజలు వీటికి దూరంగా ఉంటున్నారని.. అయితే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన పార్టీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోసారి బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్, మండల ఇన్ ఛార్జ్ లు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు....

# అగ్గిమల్ల గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి

## పగాడ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి కొప్పుల..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన ఎనగందుల రాజన్న, రౌతు రాజయ్య, కొలగాని రాజయ్య ఇటీవలే పలు కారణాల లతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ మంత్రి వెంట కాంపెల్లి హన్మాండ్లు, ఆవుల సత్యం ఆంజనేయులు, అశోక్ రావు, కనుకుట్ల లింగారెడ్డి, మారంపెల్లి బాబు, లింగారెడ్డి, కొత్త రెడ్డి, కందుకూరి సత్తయ్య, రత్నం ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్‌తోనే మాదిగ ఉపకులాలకు న్యాయం..

## నాయకులు జీడి సారంగం, చిలుముల రాజ్ కుమార్



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం మార్కెట్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జీడి సారంగం, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్,అన్నారు.ఎమ్మార్పీ ఎస్ ఉద్యమం ఎక్కడో ప్రకాశం జిల్లా ఇదిమూడు గ్రామంలో కేవలం 12 మందితో మొదలైన ఉద్యమం గల్లి నుండి ఢిల్లీ వరకు 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగల ఆరాధ్య దైవం, తన జీవితాన్నే పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడు, ఎస్సీలలో వర్గీకరణ జరిగితేనే మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని ఏ బి సి డి వర్గీకరణ జరిగేదాకా నిరంతరం పోరాటానికి కృషిచేసి వర్గీకరణ సాధించిన మాదిగల పెద్దన్న మాన్యశ్రీ మందకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మందమర్రి మార్కెట్లో జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపెల్లి శివకుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు అసంపల్లి అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శీను,వాసాల శంకర్, ప్రెస్ రిపోర్టర్ పల్లె సమ్మయ్య, వాసల సంపత్, సంగి సంతోష్, మంతెన సుమన్, కంబాల రాయనర్సు, గొల్లపల్లి ఓదెలు, మిట్టపల్లి బాపు, సంగి రవి, సప్పిడి శ్రీనివాస్, నందిపాటి రవి,చిలుముల భాస్కర్, బచ్చల కిషోర్, మెరుగు శీను, చిలుముల కుమార్, నందిపేట రాజ్ కుమార్, కలవల లక్ష్మణ్, దాసరి ఎల్లారం, తోకల కొమ్ములు, తోకల దుర్గయ్య, వేల్పుల రాజారాం, వేల్పుల రవి, లింగంపల్లి శ్రీధర్, రత్నం మొగిలి, కాదాసి మొగిలి, డిజె సామి, తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వద్ద కరెంటు స్తంభాలు ఏర్పాటు : బిరుదు రాధాకృష్ణ



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసేందుకు గాను మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో కరెంట్ స్తంభాల ఏర్పాటు ప్రారంభించడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు, ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో 15 వ ఫైనాన్స్ నుండి 11 లక్షల రూపాయలను తీసుకొని పలు వార్డులకు సంబంధించి కరెంటు స్తంభాలను కొనుగోలు చేసి వాటిని ఇందిరమ్మ ఇల్లుల దగ్గర , కరెంటు లేని ఏరియాలలో వేయడానికి మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ తో కలిసి అవార్డులో స్తంభాలు వేయించడం జరిగినది, ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్ , ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈర్ల శేఖర్ మరియు ఇందిరమ్మ ఇల్లుల యజమానులు మున్సిపల్ ఏ ఈ రాజకుమార్ , ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ కోటి , అ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్యంగా స్పందన..

(ప్రత్యక్షసాక్షి, కోరుట్ల)



మానవ సేవే మాధవ సేవ అనే మహోన్నత లక్ష్యంతో కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్యంగా స్పందన లభించింది. ఈ శిబిరంలో 100 మందికి పైగా రోగులకు నేత్ర వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. అనంతరం 46 మందికి కంటి శస్త్రచికిత్స అత్యవసరమని వైద్యులు నిర్ధారించారు. రూ.15,000 విలువైన కంటి శస్త్రచికిత్సను లయన్స్ క్లబ్ ఉచితంగా అందించనున్నారు. 46 మంది రోగులను కరీంనగర్ లోని రేకుర్తి లయన్స్ ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్సతో పాటు ప్రయాణ సౌకర్యం, రెండు రోజుల వసతి, భోజనం అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేకపోతున్న పేదలకు వరంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌వీడీజీ లయన్ గుంటుక చంద్రప్రకాశ్ హాజరై, సమాజ ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం సేవలందిస్తున్న కోరుట్ల లయన్స్ క్లబ్ సభ్యుల ప్రత్యేకంగా అభినందించారు. ఈ సేవ వెలుగు నింపేందుకు మరెందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్, కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు, కోశాధికారి లయన్ పోలాస రవీందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, గుంటుక సురేష్ బాబు,కుందారపు మహేందర్, మంచాల జగన్, అడెపు మధు, అల్లాడి ప్రవీణ్, పోతని ప్రవీణ్, గంద్ర అజయేందర్ రావు, అన్నం అనిల్, జీవన్ రెడ్డి, ఉషాకిరణ్, గుణాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గంగాధర్, రఘునందన్, గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, రవీందర్, రాజశేఖర్, జగపతిరెడ్డి, వెంకటరాములు, రాధాకిషన్ తదితర లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు, సిబ్బంది, సేవా కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, శిబిర సేవలను వినియోగించుకున్న ప్రజలకు లయన్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఒకరి జీవితంలో చూపును తిరిగి తీసుకురావడం అంటే కేవలం వైద్యం అందించడం కాదు... వారి కుటుంబానికి కొత్త ఆశను, కొత్త వెలుగును అందించడం. మహత్తర సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

# బంజారాల సాంప్రదాయ సీత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం



బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్ల (శీతలా దేవి) పండుగ మహోత్సవం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఏడు మోటాల పల్లె తాండాలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది ఈ వేడుకలకు మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు తాండాకు చేరుకున్న ఈశ్వర్ కి ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన గిరిజనులతో కలిసి శీతలా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గిరిజనుల ఆచార వ్యవహారాలు ప్రకృతిని దైవంగా భావించి పూజించే వారి సాంప్రదాయాలు సమాజానికి ఎంతో ఆదర్శవంతమైనవని కొనియాడారు.. గ్రామాలు తాండాలు చల్లగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని శీతలా దేవిని వేడుకున్నట్లు తెలిపారు.. పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.. మారుతున్న కాలంలోనూ తమ విశిష్టమైన గిరిజన సంస్కృతిని అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో బంజారా సోదరుల పాత్ర ఎంతో అభినందనీయమన్నారు.. ఈ మహోత్సవంలో తిరుపతి నాయక్ మాజీ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి రాచకొండ ఆనంద్ కాశెట్టి వీరేశం సాయిని రవీందర్ నాగుల రాజశేకర్ గౌడ్, దేవయ్య స్థానిక ప్రజాప్రతినిధులు బంజారా సంఘాల ముఖ్య నాయకులు తాండా పెద్దలు యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రోగ నిరోధకతను పెంచే ఆహారమే మేలు..



వేసవిలో ఎండ వేడి తగలకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో.. వర్షాకాలంలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. వర్షాకాలంలో చిటపట చినుకుల మధ్య వేడివేడిగా ఏమైనా చిరుతిళ్లు తినాలనిపిస్తుంది. కానీ.. శరీరానికి పోషకాలు అందించే, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం, పండ్లు తినడం ఉత్తమం. పైగా ఇది సీజన్ మారటంతో జ్వరం, జలుబు, అలర్జీ, ఇన్‌ఫెక్షన్, అజీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వీటినుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే శరీరానికి శక్తి అవసరం. వ్యాధినిరోధక శక్తి అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో మన ఆరోగ్యానికి ఎంతో అవసరం కూడా. అందుకు తినాల్సిన పండ్ల గురించి తెలుసుకుందాం.

నేరేడు: సీజనల్‌గా వర్షాకాలంలో నేరేడు పండ్లు విరివిగా లభిస్తున్నాయి. వీటిలో కేలరీలు తక్కువ. ఇనుము, ఫోలేట్, పొటాషి యం, విటమిన్లు ఎక్కువగా ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి చాయిస్. అజీర్తిని తగ్గిస్తాయి కూడా.

చెర్రీస్ : వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే పండ్లలో చెర్రీస్ ఒకటి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగాఉండే పండ్లు ఇవి. మెదడుపై ఒత్తిడి తగ్గించి ప్రశాంతతకలిగేలా చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లనుంచి కాపాడుతుంది.

అరటిపండ్లు : విటమిన్స్ ఎక్కువగా ఉండే అరటిపండు ఎంతో ఆరోగ్యం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్తి సమస్యలను పోగొడుతుంది. పిల్లలకు అరటిపండ్లు చాలా మంచివి. రోజుకో పండైనా తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది.

యాపిల్ :వర్షాకాలానికి తగ్గట్టు శరీరంలోయాక్టివ్ నెస్ కాస్త నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో జరిగే జీవక్రియ వేగం కూడా తక్కువగా ఉంటుంది. వీటిని అధిగమించేందుకు యాపిల్ పండు ఉత్తమం.

రేగు : వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ఫ్లూ, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

దానిమ్మ: ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తం పడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ రోజకొక పండైనా తింటే ఆరోగ్యంగా ఉంటారు.

బొప్పాయి : విటమిన్ 'సి' అధికంగా లబించే పండు బొప్పాయి. ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు పదార్థం ఎక్కువ. కాస్త మితంగా తీసుకోవడం ఉత్తమం.

పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..: తగినంతగా నీరు (హైడ్రేషన్) : వర్షాకాలంలో తగినంత నీరు త్రాగాలి. తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ శరీరానికి నీరు అవసరం. వర్షం వల్ల వచ్చే అధిక తేమ కారణంగా డీహైడ్రేట్‌కు కారణం అవుతుంది. రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం ద్వారా హైడ్రేట్‌గా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

కషాయాలు, డ్రింక్స్: వర్షాకాలంలో అల్లం, హెర్బల్ టీలు, సూప్‌లు తాగాలి. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ టీ, చమోమిలే హెర్బల్ టీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

సీజనల్ ఫ్రూట్స్: సీజన్‌లో లభించే పండ్లను తినాలి. యాపిల్స్, బేరి, దానిమ్మ, నారింజ పళ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లు ఆరోగ్యకరమైన రోగ నిరోధక వ్యవస్థను పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లను నిరోధిస్తాయి.

విటమిన్ సి: రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహారంలో విటమిన్ సి ఉండే ఆహారాన్ని తినాలి. నిమ్మకాయలు, నారింజ పండ్లు, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. బ్రకోలీ, బెల్ పెప్పర్స్, కివీస్‌లో కూడా విటమిన్ సి సమద్ధిగా ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి కాపాడుతాయి.

సమతుల భోజనం : వర్షాకాలంలో తేలికపాటి, సమతుల ఆహారం తీసుకోవాలి. లీన్ ప్రోటీన్స్, తణధాన్యాలు కలిసి ఉండే భోజనాన్ని తినాలి. వోట్స్, క్వినోవా, బ్రౌన్ రైస్ వంటివి తినాలి. చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రోటీన్స్ ద్వారా కండరాలు పెరుగుతాయి. కూరగాయలలో ఉండే ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉల్లిపాయలు, వెల్లుల్లి : వెల్లుల్లి, ఉల్లిపాయలు సహజంగా యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా, వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఇవి రక్షిస్తాయి.

స్ట్రీట్‌ఫుడ్స్ వద్దు : వర్షాకాలంలో బయటి ఫుడ్స్ తినకుండా ఉండటం మేలు చేస్తుంది. వాతావరణ మార్పుల కారణంగా బయటి ఫుడ్స్ ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయి.

కలుషిత ఆహారాన్ని తినొద్దు: మనం తీసుకునే ఆహారంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. శరీరానికి సరైన పోషకాలు అందించకపోతే చాలా రకాల ఇబ్బందులు తలెత్తుతాయి. ఏటేటా ప్రపంచ వ్యాప్తంగా కలుషిత ఆహారం సమస్య తీవ్రమవుతోంది. ప్రపంచ జనాభాను కలుషిత ఆహారం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. మన దేశంలో 527 రకాల ఆహారాలు కలుషితం అవుతున్నాయని వివిధ నివేదికలు పేర్కొంటున్నాయి.

అసలు ఆహారం కలుషితం అంటే ఏమిటి? ఎన్ని రకాలు? తీసుకోవాల్సిన నివారణ చర్యలేమిలో తెలుసుకుందాం..

ఆహారం ఎలా కలుషితం అవుతుందంటే...: ఆహార ఉత్పత్తుల్లోకి బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, రసాయనాలు లేదా టాక్సిన్లు వంటి హానికరమైన పదార్థాలు,జీవులు ప్రవేశిస్తే అవి కలుషితమవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్ వంటి ఏదో ఒక దశలో ఆహార ఉత్పత్తులు కలుషితం అవుతున్నాయి. మనదేశంలో కలుషితమవుతున్న ఆహారాల జాబితాలో ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, సుగంధ ద్రవ్యాలు, ప్యాక్డ్ స్నాక్స్ వంటివి ఉన్నాయి. ఈ ఆహారాలు వివిధ రోగ కారకాలు లేదా రసాయనాలతో కలుషితం కావొచ్చు. వీటిని ఆహారంగా తీసుకుంటే రోగాల తీవ్రత పెరుగుతుంది.

పరిశుభ్రత పాటించకపోవటమే కారణం: ఆహారం కలుషితం కావటానికి అనేక కారణాలున్నాయి. పారిశుధ్యం లేకపోవటం, సరైన పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవటం, ఫుడ్ ప్రాసెసింగ్ సరిగ్గా చేయకపోవటం, నిల్వ, రవాణా సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవటం కూడా ప్రధాన కారణాలే. అలాగే పురుగు మందుల అధిక వినియోగం వల్ల కూడా ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి.





## హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే

# ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !





(హైదరాబాద్)

సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..:** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**డిండి..:** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ:** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి:** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..:** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..:** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

**శ్రీరాం సాగర్..:** హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.

**శ్రీశైలం..:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి.

ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..:** నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..:** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**అబ్బురపరిచే పార్కులు..:** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.





# కష్ట పడితేనే ఫలితం



గంగాపురంలో నివసించే రంగయ్య సోమరిపోతు. 'కష్ట పడకుండా కడుపు నిండి పోవాలనుకుంటాడు. ఒకరోజు 'ఇంట్లో సరుకులన్నీ నిండుకున్నాయి. గంజి కాచుకోవడానికి కూడా తిండి గింజలు లేవ'ని భార్య బాధ పడింది. ఊరి చివర కొండ మీద మహిమ గల ఆకుపచ్చరాయి ఉంటుందని ఆ ఊర్లో ఎప్పటి నుండో ఓ పుకారు ఉంది. ఆ మహిమ గల రాయిని ఎలాగైనా దక్కించుకుని కోరినవన్నీ ఉన్నచోటుకే తెప్పించుకోవాలని రంగయ్య కొండ ఎక్కాలని నిర్ణయించుకుని, ఇంటి నుంచి బయటికి వచ్చాడు. కొండ ఎక్కడం ప్రారంభించిన రంగయ్యకి అక్కడే ఉన్న ఒక ముసలి గొర్రెల కాపరి కనిపించాడు. అతన్ని అడిగి ఆ రాయి ఉన్న చోటుకి వెళ్దామనుకున్నాడు. 'మహిమ గల ఆకుపచ్చ రాయి ఉండే చోటు చూపించమ'ని తాతని అడిగాడు. రంగయ్య స్వభావం ఆతాతకి అర్థమైంది.

'కొండ పైకి చేరితే అక్కడ చాలా నల్ల రాళ్లు ఉంటాయి. అవన్నీ చిన్నగా ఉంటాయి. వాటి మధ్యలోనే నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చని రాయి, మెరుస్తూ ఉంటుంది. అయితే కాళ్ళు తగలగానే, ఆ కనిపించే నల్లని రాళ్లు, రెట్టింపుగా పెరిగి పోతాయి. చేతి వేళ్ళు తగిలితేనే అవి మాయం అవుతాయని విన్నాను. కాబట్టి నువ్వు పైకి వెళ్లి ఆ నల్లని రాళ్లని చేతుల్తో ఎత్తి పారబోయి. అప్పుడు వాటి మధ్యలో నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చ రాయి దక్కుతుంది' అని చెప్పాడు.

తాత చెప్పినట్లుగా రంగయ్య ఆవైపు వెళ్లాడు. అక్కడ చిన్న చిన్న నల్లని రాళ్లు చాలా కనిపించాయి. వాటిలో ఎక్కడ కాలు వేస్తే అక్కడ మరింత లోతుకి కాలు దిగబడిపోతోంది. ఆ రాళ్లల్లో ఆకుపచ్చరాయిని వెతకాలంటే నడుం వంచి చేతుల్తో వాటిని పక్కకి పారబోయాలి. కష్టపడడం ఏమాత్రం ఇష్టం లేని రంగయ్య, చాలాసేపటి వరకు అటూఇటూ ఆ నల్లని రాళ్లల్లోనే నడిచాడు.

అప్పుడే గొర్రెల కాపరి తాత అటువైపు వచ్చాడు. రంగయ్యని చూసి, 'చూడు బాబు.. నీకు ఎవరు చెప్పారో గానీ ఇక్కడ ఏ మహిమ గల రాయీ లేదు. రోజంతా కష్టపడి పనిచేసేవాడు ఇలాంటి రాళ్ల కోసం ఆశపడడు. శ్రమతోనే సంపద సృష్టించుకోవాలనుకుంటాడు. ఆ సత్యం నువ్వు గ్రహించనంత కాలం, ఇదిగో ఇలాగే ఈ రాళ్ల మధ్య లేని ఆకుపచ్చ రాయి కోసం వెతుకుతూనే ఉంటావు' అని చెప్పాడు. రంగయ్యకి తాత మాటలు బాగా అర్థం అయ్యాయి. తన తప్పు తెలుసుకుని, ఆ రోజు నుండి కష్టపడి పనిచేయడం మొదలుపెట్టాడు.

# ఎవరి ప్రత్యేకత వారిది



ఒక పంట కాలువలో నిగర్వి అనే కప్ప, గర్విష్ఠి అనే చేప నివసిస్తున్నాయి. వారిద్దరూ స్నేహితులే కానీ గర్విష్ఠికి ఈదటంలో తనని మించిన వారు లేరని నిగర్వితో చాలా సార్లు గొప్పలు చెప్పేది. చాలా సార్లు అలాఅనడం చూసిన తర్వాతఒకసారి నిగర్వి ఇలా అంది. 'ఈ పంట కాలువ ఇలా కిందికి ప్రవహిస్తుంది కదా, ఇక్కడ నుంచి మనం బయలు దేరి పంటకాలువ మలుపు వరకు వెళ్ళి తిరిగి మనం ఇక్కడకు ఎవరు ముందుకు చేరుకుంటారో వారే గొప్ప, సరేనా' అంది.

'ఓస్! అదెంత పని, ఇప్పుడే బయలుదేరుదాం' అని పోటీకి సిద్ధమైంది గర్విష్ఠి. ఇద్దరూ అలా ఆ పంట కాలువలో నీటి ప్రవాహం దిశగా ఈదడం మొదలుపెట్టారు. నీటి ప్రవాహం వాలుగా ఉండటంతో కప్ప కన్నా వేగంగా చేప ఈదుతూ మలుపు వద్దకు చేరుకుని తిరిగి ప్రవాహానికి ఎదురీదడం మొదలుపెట్టింది కానీ ఇంతకుముందు అంత వేగంగా ఈదలేక నెమ్మదిగా ఈదటం మొదలు పెట్టింది.

ఈలోపు మలుపు వద్దకు చేరుకున్న కప్ప ఈసారి ప్రవాహానికి ఎదురీదడం కాకుండా పెద్ద పెద్దగా గెంతుతూ సునాయాసంగా తిరిగి బయలుదేరిన ప్రదేశానికి చేరుకుంది. కాసేపటికి అక్కడకు చేరుకుని ఓడిపోయానని ఒప్పుకుంది గర్విష్ఠి.

'చూసావా మిత్రమా! ప్రతి జీవికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. నేను నీలాగ ఈదలేకపోవచ్చు అలాగే నీవు నాలాగ గెంతగలవా? అందుకే మనకుండే ప్రత్యేకతమ చూసుకుని గొప్పలు చెప్పుకోకూడదు' అని హితబోధ చేసింది నిగర్వి. దాంతో తన తప్పుని తెలుసుకుని 'ఇకపై గొప్పలు చెప్పన'ని హామీ ఇచ్చింది గర్విష్ఠి.

# డీసీసీ అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన జీడబ్ల్యూఎంసీ డివిజన్ల నూతన అధ్యక్షులు..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన డివిజన్ అధ్యక్షులు హనుమకొండలోని రామకృష్ణ కాలనీలో గల డీసీసీ అధ్యక్షు లు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన 44వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం, 45వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, 64వ డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్ డీసీసీ అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డివిజన్ల లో పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారంపై వారితో చర్చించారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం..

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎస్. శ్వేత






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను మంగళవారం పోలీస్ కమిషనర్ మామూ నూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రారంభించారు.భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషన రేట్,ఖమ్మం పోలీస్ కమీషన రేట్, మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికా రులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం,ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ ఽ వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.ప్రతి విభాగం లో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించ బడతాయి.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు బాల స్వామి, శ్రీనివాస్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోతంగల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు..





యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద మంగళవారం రోజున జెండా ను ఎగురవేసి ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు పోతంగల్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదవరావు మాట్లాడుతూ సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి ఆ విజయ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలకు అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ఘనత మందకృష్ణ మాదిగదని సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్సులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.

మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. పోరాటాల ద్వారా సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన మన అధినేత మందకృష్ణ మాదికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోతంగల్ ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, గ్రామ సర్పంచ్ బజరంగ్ హనుమండ్లు, బి జే పి నాయకులు పబ్బ శేఖర్, రిటైర్ ఉద్యోగి నాగయ్య సార్, తిరుమలాపూర్ సర్పంచ్ కుమారుడు విజయ్, పోతంగల్ మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు, ఈరయ్య, సంగరం, వెంకటి, హరిదాస్, లింగం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జఫర్ గడ్ మండలం తిమ్మం పేట గ్రామ సర్పంచ్ చాడ కవిత రాజేందర్ రెడ్డి మామ చాడ రాజగోపాల్ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శిం చారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం లక్ష్మి నాయక్ తండా పరిధిలోని లింబా తండాకు చెందిన మాజీ సర్పంచ్ గుగులోత్ దీప్ల నాయక్ మరణించగా ఆయన పార్థివా దేహానికి పూల మాల లు వేసి నివాళు లు అర్పించా రు. అలాగే ఉప్పుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేంకెల రాజు తండ్రి లేంకెల మల్లయ్య మరణించగా ఆయన పార్థివా దేహానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం అదే గ్రామానికి చెందిన మామిండ్ల రాజు మరణించగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు నూకల ఐలయ్య, పిఏసీ ఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, ఆయా గ్రామాల సర్పం చ్లు, మండల మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనే లక్ష్యంగా మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇంచార్జ్ నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, సామాజిక చైతన్య కార్యక్రమాలు, ఉద్యమ స్ఫూర్తిని చాటే సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, 1994 జూలై 7న కేవలం 13 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎదిగిందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాటం వల్ల ఎస్సీ ఉపవర్గీకరణ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని పేర్కొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమానంగా అందాలనే లక్ష్యంతో ప్రారంభమైన "మాదిగ దండోరా" ఉద్యమం సామాజిక న్యాయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. సుప్రీం కోర్టు ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఎమ్మార్పీఎస్ ఉద్యమ విజయానికి నిదర్శనమని తెలిపారు. రిజర్వేషన్ల అంశంతో పాటు పేద చిన్నారుల ఉచిత గుండె శస్త్రచికిత్సలు, వికలాంగుల హక్కులు, పేదల సంక్షేమం వంటి అనేక ప్రజా సమస్యలపై కూడా ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడిందని గుర్తు చేశారు. సమాజ సేవలో విశిష్ట కృషికి గుర్తింపుగా మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేయడం ఉద్యమానికి లభించిన గౌరవమన్నారు. ఈ ఏడాది "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువతలో విద్య, ఉపాధి, రాజకీయ చైతన్యం పెంపొందించడం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ఫలాలు త్వరితగతిన అమలయ్యే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, సట్టా నరసయ్య, సట్ట శేఖర్, నీలం గంగారాం, ఈదుల రాములు, నక్క లక్ష్మణ్, నలవాల గంగారాం, నక్క నచ్చాయా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పిస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం




జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె వద్ద మండల ఇన్చార్జ్ సుంకె దుర్గాప్రసాద్ జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచులు మోకెనపల్లి గోపాల్,వెల్కటూరు రవి మాజీ ఎంపీటీసీ బొమ్మన స్వామి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ పెగడపల్లి మండల అధ్యక్షులు దీకొండ మహేందర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శనిగరపు కాంత, ఎమ్మార్పిస్ మండల నాయకులు రాచర్ల భూమయ్య,సురేష్ శీను,అంజయ్య,ఎల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తో పాటు గ్రామల లో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,మండల కేంద్రం లో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెవులమాద్ది రమేష్,ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ పద్మశ్రీ.మందకృష్ణ మాదిగ భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ కులాల్లోని పదిహేను శాతం రిజర్వేషన్లు ఎవరి జనాభా ఎంతో వారివాటా అంతా అని జనాభా నిష్పత్తి రిజర్వేషన్లను వర్గీకరించాలని 1994లో జులై 7న.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి ఎస్సీల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఈ విషయంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని కొంతమంది ప్రాణ త్యాగాలు కూడా చేశారు జాతి ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ సందర్భంగా వారికి జోహార్లు కూడా తెలియడం జరుగుతుంది ఎస్సీలు వర్గీకరణ సాధించుకున్న ఫలాలు మా జాతి బిడ్డలు అన్ని రంగాల్లో అందిపుచ్చుకొని విజయ పదంలో నడిచి అభివృద్ధనడిచ్చి ప్రయాణించాలని మందకృష్ణ మాదిగ కలలు కన్నటువంటి జాతి అభివృద్ధి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో మన జాతి అగ్రస్థానంలో నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఆ దిశగా మనమందరం కూడా మన పిల్లలు ఉన్నత విద్య చదివించి మన సాధించిన హక్కులను పొందాలని సందర్భంగా ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రేగుంట బాపయ్య, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గంగాధర మధుసూదన్ గ్రామ శాఖ అధ్యక్షులు మనలా ప్రభు, ఉపాధ్యక్షులు మనలా సంజీవ్,చెవులమద్ది శేఖర్, వేల్పుల రాజేష్, శాతల్ల లక్ష్మణ్, జేరిపోతుల అమోస్, ఎనగందుల రమేష్, నక్క అశోక్, గొల్లపెల్లి వెంకటేష్,చెవులమద్ది నరసయ్య, దాసారపు సదానందం,మద్దూరి అశోక్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తిచేయాలి : ఎంపీఓ రామకృష్ణ రాజు

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం మండల పంచాయతీ అధికారి రామకృష్ణ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం లేకుండా వేగంగా నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుజాత

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో గౌరవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదినం సంద ర్భంగా మంగళవారం విహెచ్పి ఎస్ సంఘం జాతీయ అధ్యక్షు రాలు సుజాత సూర్యవంశీ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మందకృష్ణ మాదిగ వికలాంగులకు చేసిన సేవ లను గుర్తు చేసుకున్నారు. దివ్యాంగుల తరఫున ఇంత సేవ చేస్తున్న ఆయన నిండు నూరేళ్లు జీవించాలని పేర్కొ న్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరేన్నో జరుపు కోవాలని ఆమె ఆకాంక్షిం చారు. మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి ఇప్పటికీ 32 సంవత్సరాలు గడిచాయని, ఆయన చేసిన సేవలు, త్యాగాలు అమూల్య మైనవని ఆమె గుర్తు చేశారు.

# టిపిసిసి ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన న్యాయవాది ఆరెపల్లి రాహుల్ ని సన్మానించిన సుల్తానాబాద్ న్యాయవాదులు




ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాహుల్ టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గా నియామకమైన సందర్భంగా ఆరెపల్లి రాహుల్ ని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వొడ్నాల రవీందర్, ఉపాధ్యక్షులు ఆవుల శివ కృష్ణ, ఏజిపి అంజన్న, న్యాయవాదులు పడాల శ్రీరాములు, భూమయ్య, అంబాల నర్సయ్య, రవికిరణ్, రామకృష్ణ లు ఉన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com